# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన మనందరి బాధ్యత

**-ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి**
**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

వరంగల్ /రాయపర్తి జూలై 15(వుదయం ప్రతినిధి) : మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలోవనమహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని,ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని తెలిపారు, ఇండ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,సహజ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు,ప్రతి ఒక్కరూ విధిగా ఇండ్లలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి, తహసిల్దార్ ఎం



శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్, ఏవో గుమ్మడి వీరభద్రం, ఎంపీ ఓ కే ప్రకాష్ , బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ స్టార్ లో గోరింటాకు సంబరాలు



లక్షెట్టిపేట, జులై 15 (వుదయం ప్రతినిధి): పట్టణం లోని స్థానిక లిటిల్ స్టార్ పాఠశాలలో మంగళవారం ఆషాడ మాస గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సంతపురి కిషోర్ మాట్లాడుతూ...ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం సంప్రదాయంగా వస్తుందన్నారు. ఇది శరీరంలోని వేడిని తగ్గించే గుణం కలిగి ఉంటుందని, గోరింటాకు రోగనిరోధక శక్తిని పెంపొందించి, రక్త ప్రసరణను మెరుగుపరచే లక్షణాలు ఉన్నాయన్నారు.విద్యార్థులకు గోరింటాకు విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్, హమీద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మ్యాన.రాజయ్య ఐడీ కార్డ్స్,టై,బెల్టు పంపిణీ

**-పాల్గొన్న మండల విద్యాధికారి సీతాలక్ష్మీ**



ధర్మపురి జులై 15(వుదయం విలేకరి): ధర్మపురి పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల న్యూ హరిజన వాడ విద్యార్థులకు విశ్రాంత మండల విద్యాధికారి మ్యాన రాజయ్య పాఠశాలలో విద్యార్థులకు పదివేల రూపాయల విలువ గల ఐ డి కార్డ్స్, టై, బెల్ట్ లను పంపిణీ చేయగా ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి సంఘనబట్ల. సీతాలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయం అందించిన మ్యాన రాధ రాజయ్య లను అభినందిస్తూ పసి పిల్లలు దైవ సమానులని వారికి సేవ చేస్తే ఆ దైవానికి చేసినట్లే అన్నారు ఈ కార్యక్ర మంలో వేముల రాజేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనక తారా, అంగన్వాడి టీచర్ మాధవి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్ ఉపాధ్యాయ బృందం బుగ్గరపు హరీష్,రొట్టె సరిత, మ్యాన సునీత,రావులపల్లి శ్రీనివాస్, బోగ శివ ప్రసాద్ ,మ్యాన పవన్ కుమార్ తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కొండపాక ఆదర్శ పాఠశాలలో నమూనా ఎలక్షన్స్



న్యూస్ కొండపాకజూలై 15(వుదయం విలేకరి) సమాజంలో ప్రజలు కలిగి ఉన్న స్వేచ్ఛ , ఓటు హక్కు వినియోగం, ఆ ఓటు హక్కు కు వున్న విలువ, ప్రజాస్వామ్యానికి ఉన్న గొప్పతనాన్ని చిన్న వయసు నుండే విద్యార్థులకు తెలియజేయాలనే ఆలోచనతో మంగళవారం రోజు కొండపాక మండల కేంద్రంలోఉన్న ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మాక్ (నమూనా) ఎలక్షన్స్ నిర్వహించామని తెలియజేసారు పాఠశాల ఉపాధ్యాయులు. ఎలక్షన్స్ నిర్వహణ నామినేషన్ ప్రక్రియతో మొదలుకొని అభ్యర్థుల ఎంపిక,గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పత్రాల ముద్రణ మొదలైనవి పూర్తి ఎలక్షన్ వాతావరణంలో వివిధ విభాగాల లకు ఎలక్షన్స్ నిర్వహించారు. స్కూల్ లీడర్స్,కల్చర్ లీడర్స్,స్పోర్ట్స్ లీడర్స్, ఎన్విరాన్మెంటల్ లీడర్స్, డిసిప్లేన్ లీడర్,గా వివిధ విభాగాలకు ఎలక్షన్స్ నిర్వహించగా ఓటర్లుగా విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఓటింగ్ ప్రక్రియ జరిపారు. మొదటి ఓటు హక్కు ను స్కూల్ ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ వినియోగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలి అంటే ఓటుఅనే హక్కును వజ్రాయుధం గా వాడుకుని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు ను సరైన అభ్యర్థులను ఓటు ద్వారా ఎన్నుకోవాలని తెలిపారు. ఓట్లు వేసి సరైన నాయకున్ని ఎన్నుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ అన్నారు. ఈ నమూనా ఎలక్షన్స్ ను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, భవిష్యత్తులో కూడా ఎన్నికల కోసము, ఓటుహక్కు యొక్క విలువను తెలుపుతూ పాఠశాలలో ఎలక్షన్లు నిర్వహించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఎలక్షన్స్ నిర్వహణ కు ముఖ్య కారకులైన సోషల్ డిపార్ట్మెంట్ టీచర్స్ ని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# తోటి గల్ఫ్ కార్మికునికి ఆర్థిక సహాయం



జన్నారం, జూలై 15(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కామనపల్లి గ్రామంలో నివాసముంటున్న గల్ఫ్ కార్మికుడు రమణాచారికి ఆ గ్రామ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.కొద్ది రోజుల క్రితం రమణాచారి ప్రమాదవశాత్తు గాయపడ్డాడు.ఆ గ్రామ అధ్యక్షుడు కోడి జుట్టు నరేష్ ఆదేశాల మేరకు సభ్యులు మంగళవారం రోజున రమణాచారి ఇంటికి వెళ్లి ఆయనకు 17800 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పంచర్ల మల్లేష్,వంగాల శేఖర్,ఓడిపేల్లి అర్జున్,కొలిమికుంట్ల లక్ష్మీపతి, జునుగురు భానుమూర్తి, సాట్లా సాయిశివ ఉన్నారు.

# తిరుపతి నగర మహాసభలను విజయవంతం చేయండి

**-సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చిన జిల్లా కార్యదర్శి పి మురళి**

తిరుపతి, జూలై 15 ( వుదయం ప్రతినిధి). భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతవసంతాల పూర్తి చేసుకుంటున్నా సందర్భంగా అత్యంత ప్రభావంతమైన తిరుపతి నగరంలో సిపిఐ మహాసభలు ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు . మంగళవారం స్థానిక బైరాగి పట్టేడ లోని సిపిఐ కార్యాలయంలో తిరుపతి సిపిఐ నగర ముఖ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా మహాసభల పరంపరలో భాగంగా శాఖ మండల నగర జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీ శ్రేణులపై ఉందన్నారు అందులో భాగంగానే తిరుపతి మహానగరంలో సిపిఐ మహాసభ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకోవాలని ఆసన్నమైంది అన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు అధిక ధరలు నిరుద్యోగం మహిళలపై దాడులు ఆకృత్యాలు పెరిగిపోతున్న ఈ తరుణంలో ప్రజల్ని మరింత చైతన్యవంతం చేయడానికి ఈ మహాసభలు దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందాయని ప్రజా సమస్యలు రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో పోరాటాలు కూడా రూపకల్పన చేసుకోవాల్సినటువంటి అవసరం ఉందన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ ఎంతో చరిత్ర కలిగిన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ ఎన్నో విజయాలను సాధించిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ. జాతీయ పార్టీ పిలుపుమేరకు 100



సంవత్సరాల సందర్భంగా 100 మొక్కల నాటడం 100 జెండాలు నాటడం జరుగుతున్నది తిరుపతి నగర మహాసభలు కూడా అదే కోవలో మహాసభలు నిర్వహించాలని సూచించారు. ఈ నగర మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాధ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు పాల్గొన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ మాట్లాడుతూ తిరుపతి నగరం ఇస్తారని సిపిఐ వేలాది మంది నిరాశ్రయులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంచిపెట్టి సొంత ఇంటిని ఏర్పాటు చేసుకోవడానికి ముందుండి పోరాడిన పార్టీ సిపిఐ అని ఈ మహాసభలకు తిరుపతి నగరంలో ఉన్న అన్ని శాఖలు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాసభ జయప్రదానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశానికి కేవై రాజా అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ బండి చలపతి ఉదయ్ కుమార్ నగర కార్యవర్గ సభ్యులు నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి ప్రవీణ్ చంద్రశేఖర్ రెడ్డి కే పద్మనాభరెడ్డి ఎం రామకృష్ణ ఎన్ శ్రీరాములు సి రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలి.

**-ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ.**




పరకాల జులై 15 ( వుదయం ప్రతినిధి): ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో డిగ్రీ కళాశాల పనులను త్వరగా పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.. వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి కాంట్రాక్టర్ వాళ్లకు చెప్పి బిల్డింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. సరైన సదుపాయలు లేక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే బిల్డింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్ మహేష్ విజయ్ అరుణ్ సాయి కృష్ణ పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి



జన్నారం, జూలై 15(వుదయం విలేకరి) కరెన్సీ నోట్ల పై భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఫోటో ను ముద్రించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ ని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న రథయాత్ర మంగళవారం రోజున జన్నారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరుశురాం,జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి లకు మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు సిటీమల భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమం లో జన్నారం మండల అంబేద్కర్ వాదులు బోర్లాకుంట ప్రభుదాస్,మామిడిపల్లి ఇందయ్య,దుమల్ల రమేష్,గూడెపు భూమన్న,అక్కవాత్తుల దేవయ్య,తాళ్లపల్లి రాజేశ్వర్,ప్రభుదాస్ కొండూకూరి,మంద రాజేష్,రాము,ముల్కాల్ల సత్తన్న,కొండూకూరి రాజు ప్రశాంత్ ప్రవీణ్ మండల బహుజన వాదులు పాల్గొన్నారు.

# కుమారుని పుట్టినరోజున పాఠశాలకు టీవీ బహుకరణ

జన్నారం, జూలై 15(వుదయం విలేకరి) గట్టు కవిత - మహేష్ దంపతుల కుమారుని పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు ఎల్ఈడి టీవీని అందజేశారు. మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మంగళవారం రోజున ఆ దంపతుల కుమారుడు గట్టు శ్రేయాష్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థం ఎల్ఈడి టీవీ ని పాఠశాలకు అందించి తమ మంచి మనసును చాటుకున్నారు. అలాగే తమ పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివిపిస్తామని అన్నారు. ఈ



కార్యక్రమంలో మండల విద్యాధికారి నడిమెట్ల విజయ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజన్న, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్, ప్రధానోపాధ్యాయులు సుధాకర్,ఉపాధ్యాయులు రామటెంకి శ్రీనివాస్,వివిలు గీత ,స్వరూప, అంగన్వాడీలు వనిత స్వరుప,గ్రామ పెద్దలు మహేష్, మల్లేష్ ఉన్నారు.

# అక్రమార్కులకు పట్టాలు చేయకుండా అడ్డుకట్ట వేయాలి



జయశంకర్ భూపాలపల్లి జులై 15(వుదయం ప్రతినిధి) అక్రమార్కులకు పట్టాలు చేయకుండా అడ్డుకట్ట వేయాలి అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూభారతిలో భూ కబ్జాదారులు అక్రమార్కులు ప్రభుత్వ భూములకు పట్టాలు పొందేవిదంగా దరఖాస్తులు పెట్టుకున్నట్లు మా దృష్టికి వచ్చిందని కాటారం డివిజన్ పరిధిలోని రెవెన్యూ భూములు ఆక్రమణకు గురయ్యాయి అని కాటారం డివిజన్లో ఇతర మండలాలు కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, పలిమెల, మలహలరావు, మండలాలు తోపాటు గ్రామాలలో ప్రభుత్వ భూములు సీలింగ్ భూములు బంజరు భూములు దేవాదాయ భూములు గైరాన్ భూములు అసైన్డ్ భూములు ఇనాం భూములు చెరువు ఎస్సీ కార్పొరేషన్ భూములు చెరువు శిఖం భూములను కొంతమంది కబ్జాదారులు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు అక్రమార్కులు తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించి పట్టాల కోసం భూభారతిలో దరఖాస్తులు పెట్టుకున్నారని అన్నారు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేసి ప్రత్యేక దృష్టి సారించి పట్టాలు చేయకుండా అడ్డుకట్ట వేసి భావితరాల కోసం ప్రభుత్వ భూములను రక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాటారం డివిజన్ సబ్ కలెక్టర్ ను కోరుతున్నానని పేర్కొన్నారు

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బీసీలు అంత ఏకం కావాలంటూ ఛలో హైదరాబాడ



పరకాల జులై 15 ( వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల ప్రజాప్రతినిధుల వేదిక నిర్వహిస్తున్న “హలో బీసీ చలో హైదరాబాద్” కార్యక్రమం నడికూడ,పరకాల,ఆత్మకూరు మరియు దామెర మండలాల నుండి నడికూడ మండల బిఅర్ఎస్ పార్టీ అద్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు),పరకాల పట్టణ బీఅర్ఎస్ సీనియర్ నాయకులు బండి సారంగపాణి, పరకాల రూరల్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అద్యక్షులు ఆముదాలపల్లి అశోక్ గౌడ్, దామెర మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు గండు రాము, ఆత్మకూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి గార్ల ఆధ్వర్యంలో బయలుదేరిన వివిధ మండలాల బీసీ నాయకులు.

# సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నేతలు

కోరుట్ల జూలై 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చిరంజీవి ని కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా నేతలు మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్ ఎర్ర రాజేందర్ ఉపాధ్యక్షులు కంతం ఉదయ్ అక్కేనపల్లి వెంకటరమణ భారతీయ జనతా యువ మోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్ కార్యదర్శులు రాధారం



సత్యనారాయణ అందుర్తి రమేష్ ఎంఎస్ అక్మల్ దమ్మ సంతోష్ ఎడవెల్లి సాయి భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రభుత్వంలో కనీసం చెత్త తీసే పరిస్థితి లేదు.





జగిత్యాల జులై 15 (వుదయం ప్రతినిధి) ప్రజాపాలన పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చెత్త తీసే పరిస్థితి లేదని జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు మంగళవారం జగిత్యాల రూరల్ మండలం రఘురాముల కోట గ్రామంలో నాయకులతో కలిసి శ్రమ దానం చేసిన జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ గ్రామాల్లో కనీసం చెత్త తీసే పరిస్థితి లేని ఈ ప్రజా ప్రభుత్వం అందుకే మా నాయకులతో కలిసి ఈ రోజు చెత్త తీసే కార్యక్రమం పెట్టుకున్నామని దీనితోనైనా ప్రభుత్వానికి కన్ను విప్పు కలగాలని అన్నారు అవగాహన లేని రేవంత్ రెడ్డి పాలన వల్ల గ్రామాలు అన్ని అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు పల్లెలే దేశానికి పట్టు కొమ్మలని గాంధీజీ కన్నా గ్రామ స్వరాజ్యం కెసిఆర్ హయాంలో నెరవేరిందన్నారు బిఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి కార్యక్రమంతో ప్రతి రోజు చెత్త సేకరణ దోమల స్ప్రే డ్రైనేజీ లు తీయడం వల్ల గ్రామాలు అద్దంలా మెరిసేవని అన్నారు కరోనా లాంటి మహమ్మారిని ఎదురుకున్నాం అంటే పల్లె ప్రగతి వల్లే అని అన్నారు రాష్ట్రంలో దాదాపు 20 నెలల నుండి సర్పంచ్ లు లేక బల్బు పెట్టే పరిస్థితి లేదని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని భారం పెరిగి ఆత్మ హత్యలు చేసుకుంటున్నారన్నారు పెండింగ్లో ఉన్న సర్పంచ్ ల బిల్లులు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు కెసిఆర్ హయాంలో ప్రతి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇచ్చి తడి చెత్త పొడి చెట్టి వేరు వేరుగా చేసి చెత్త తీసుకుపోయేవారని కనీసం ఇప్పుడున్న ప్రభుత్వం ట్రాక్టర్ లో డీజిల్ పోసే స్థితిలో లేదు బ్లీచింగ్ పౌడర్ కొనే పరిస్థితి లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం పేరిట సంబరాలు చేసుకుంటుంటారు కానీ ఇప్పటికీ ఒక్క మొక్క కూడా నాటలేదు కేసీఆర్ హయాంలో నాటిన మొక్కలే ఉన్నాయని కనీసం వాటికి నీరు పోసే స్థితిలో లేరన్నారు ఈ ప్రభుత్వనికి ఈ పేద ప్రజల ఆరోగ్యం పై కనీస సోయి కూడా లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శానిటేషన్ చేసి సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టాలన్నారు కెసిఆర్ నాయకత్వంలో ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు సేవకుల్లా పని చేసి తెలంగాణ ను అభివృద్ధి లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంచామన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ జక్కుల తిరుపతి ఎల్లా రాజన్న నాదెం శంకర్ గంగాధర్ రాజన్న మాజీ ఎంపిటీసీ చిత్తారి స్వప్న శ్రీనివాస్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు హరీష్ అది రెడ్డి అరె రాజేందర్ ధర్మయ్య గంగన్న మహిళలు బస భాగ్య లక్ష్మీ రామ తేజ లక్ష్మీ రాజవ్వ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత మోతె బిందు శస్త్ర చికిత్సలు.

–లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల మెరుగైన సేవా సంకల్పం.



కోరుట్ల జూలై 15 (వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో జూలై 15 2025 మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం స్థానిక పద్మశాలి భవనంలో నిర్వహించారు ఇట్టి శిబిరంలో మొత్తం 224 మంది వ్యక్తులు కంటి పరీక్షలు చేయించుకున్నారు వారిలో 54 మంది మోతె బిందు (కేటరాక్ట్) సమస్యతో బాధపడుతున్న వారిగా గుర్తించబడి ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్ ద్వారా తరలించబడ్డారు ప్రతీ ఒక్కరికి సుమారు 20 వేల విలువ చేసే ఐఓఎల్ (ఇంట్రాక్యూల్ లెన్స్) సర్జరీలు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల తరఫున పూర్తిగా ఉచితంగా చేయించబడతాయన్నారు శస్త్ర చికిత్స అనంతరం వీరిని జూలై 17 ఉదయం తిరిగి కోరుట్ల కు భద్రతగా తీసుకురానున్నారు అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించడం అవసరమైన వైద్య సేవలను చేరవెయ్యడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల నిరంతరంగా కృషి చేస్తోందని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి కోశాధికారి నల్ల గంగాధర్ లయన్ గుంటుక చంద్రప్రకాష్ (సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ) గుంటుక సురేష్ బాబు (రీజియన్ చైర్మన్) పాస్ట్ రీజినల్ చైర్మన్ లు ఆడెపు మధు అల్లాడి ప్రవీణ్ ఉషాకిరణ్ పోతా ని ప్రవీణ్ పాస్ట్ జోనల్ చైర్మన్ మంచాల జగన్ కూండారపు మహేంధర్ నరేందర్ గుణాకర్ రెడ్డి పడాల నారాయణ గౌడ్ వనపర్తి చంద్రమోహన్ గుంటుక మహేష్ గాజంగి నాగభూషణం మండలోజు రవీంధర్ ఇల్లెందుల వేంకట్రాములు కేజీ క్రిష్ణ రాజేంద్రప్రసాద్ కల్లెం గంగా రెడ్డి బెజ్జంకి శ్రీనివాస్ రావు రాజశేఖర్ పుప్పాల ప్రభాకర్ భూంరెడ్డి డాక్టర్ కట్కం జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వైస్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు.



మెట్ పల్లి జూలై 15 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ లిమ్రా గార్డెన్ లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ గోపాలచారి జగిత్యాల సీనియర్ రిపోర్టర్లు మదన్మోహన్ అంజయ్య రాకేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణాచారి ఉపాధ్యక్షులు గడ్డం హరికృష్ణ మహమ్మద్ అహ్మద్ అలీ రాము కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ సహాయ కార్యదర్శిని చంద్రశేఖర్ నరేష్ కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్ నాగిరెడ్డి రఘుపతి సాజిత్ పాషా నిమిష కవి రాజేష్ పవిత్ర ఇందూరి నరేష్ మనోజ్ శ్రీకాంత్ వేణుగోపాల్ సయ్యద్ గౌస్ మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహ్మదాజీ ఉపాధ్యక్షుడు జంగం విజయ్ సాజిద్ పాషా గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ గౌరవ సలహాదారు దాసం కిషన్ కోశాధికారి మక్సూద్ జాయింట్ సెక్రటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి పింజరీ శివ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి సమియోద్దీన్ కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ రఫీ ఉల్లా సోహెల్ హైమద్ ముత్యాల రమేష్ బాసెట్టి హరీష్ విజయసాగర్ సభ్యులు ఆగ సురేష్ బొల్లం రాజు ఆదిల్ పాషా ఏసవేణి గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





జగిత్యాల జూలై 15 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బా పూలే బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి బాలిక గురుకుల పాఠశాలలో పరిశీలించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిశుభ్రంగా ఉంచాలని అదే విధంగా విద్యార్థులకు మంచి భోజనాన్ని వంట సరుకులను ఎప్పటికప్పుడు పండ్లు కూరగాయలు తాజాగా ఉండాలి వంటగది ఆయిల్ పప్పు వంటకు సంబంధించినవి నాణ్యతను ఉండేలా చూడాలని పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యా విధానం బోధించే ఉపాధ్యాయుల విధానం విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు అదే విధంగా వంటగదిలో కూరగాయల పప్పు దినుసులు బియ్యం నూనె నాణ్యత గా ఉండేలా చూడాలి అధికారులకు సూచించారు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలన తర్వాత వెనువెంటనే అక్కడి టీచింగ్ స్టాఫ్ అందరితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి బోధనలో గాని పాఠశాల రెడి నెస్ లో గాని పిల్లల సౌకర్యాల ఏర్పాట్లు గాని ఎట్టి పొరపాటు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారందరికీ అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ గొల్లపల్లి మండల తహసిల్దార్ వరందన్ డిసిఓ అండ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుస్మిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఇంధనం ను పొదుపుగా వినియోగించాలి.

–కేఎంపిఎల్ పెంచుతూ డిపోను అభివృద్ధి చేయండి

–డిపో మేనేజర్ మనోహర్



కోరుట్ల జూలై 15 (వుదయం ప్రతినిధి) ఇంధనంను పొదుపుగా వాడి అధిక కేఎంపిఎల్ సాధించిన కోరుట్ల డిపో ఆదర్శ డ్రైవర్లను కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ప్రశంస పత్రం అందజేసి అభినందించారు ఈ సందర్భంగా బి రాజ స్వామి- 321653 జూన్ నెలకు 8392 కిలోమీటర్లు తిరిగి 1369 లీటర్ల ఇంధనం వాడి అత్యధికంగా 6.13 కేఎంపిఎల్ తీసుకువచ్చి 70.65 లీటర్ల ఇంధనంను ఆదా చెయ్యడం జరిగింది అలాగే ఏ రాజరెడ్డి 320248 జూన్ నెలకు 8231 కిలోమీటర్లు తిరిగి 1366 లీటర్ల ఇంధనం వాడి అత్యధికంగా 6.03 కేఎంపిఎల్ తీసుకువచ్చి 49.62 లీటర్ల ఇంధనంను ఆదా చెయ్యడం జరిగిందని తెలుపుతూ కోరుట్ల డిపోలో పని చేస్తున్న మిగతా డ్రైవర్లు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని అత్యధిక కేఎంపిఎల్ సాధించి ఇంధనాన్ని పొదుపు చేసి డిపో అభివృద్ధికి సంస్థ పురోగతికి పాటుపడాలని డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు

# మాజీ ఉప సర్పంచ్ కోడిపెల్లి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

–కుక్కల కోతులను పట్టించడం కోసం 10వేల రూపాయల అందజేత

–సిరికొండ మాజీ ఉప సర్పంచ్ కోడిపెల్లి రవీందర్ రెడ్డి



కోరుట్ల జూలై 15 (వుదయం ప్రతినిధి) కథలాపుర్ మండలం సిరికొండ గ్రామంలో కుక్కలు అండ్ కోతుల బెడద ఎక్కువ ఉండటం వలన గ్రామ ప్రజలు భయబ్రాంతులకు గురి కావడంతో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కోడిపెల్లి రవీందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కుక్కలు కోతులను పట్టించడం కోసం 10 వేల రూపాయలు విడిసి చైర్మన్ కి అందజేయడం జరిగింది

# కళాశాల గ్రంథాలయానికి పాఠ్యపుస్తకాల అందజేత.

కోరుట్ల జూలై 15 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథాలయానికి కోరుట్ల పట్టణానికి చెందిన బుస సురేందర్ జమున ల సంతానం బుస శశి కుమార్ బుస కావ్య ఎపేట్ జేఈఈ నీట్ పరీక్షలకు సంబంధించిన పాఠ్య పుస్తకాలను కలశాల గ్రంథాలయానికి అందజేశారు ఈ సందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ ఈ పుస్తకాలు చదవడం వల్ల తాను మంచి కలశాలలో సీటు సంపాదించుకొని ప్రస్తుతం క్యాంపస్ ప్లేస్మెంట్ లో మంచి ఉద్యోగం సంపాదించానని తన ఎదుగుదలకు ఉపయోగపడిన ఈ పుస్తకాలు నిరుపయోగంగా ఉండకూడదని కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడాలని కళాశాల గ్రంథాలయానికి అందజేస్తున్నట్లు తెలిపారు అనంతరం కళాశాల గ్రంథ పాలకులు టి రమేష్ మాట్లాడుతూ పుస్తకాల విలువ తెలిసిన శశి కుమార్ ను అభినందిస్తూ ఇలాగా మిగతా విద్యార్థులు కూడా ఇలాంటి ఆలోచన చేసి పుస్తకాలను నిరుపయోగంగా ఉండకుండా ఇతరుల ఉపయోగపడే విధంగా ఆలోచన చేయాలని సూచించారు కళాశాల



ఇన్చార్జి ప్రదానాచార్యులు కే అచ్యుత రాజు మాట్లాడుతూ ఈ విధమైన సామాజిక విద్యా స్పృహ యువతలో రావాలని కోరుతూ బుస శశి కుమార్ ను అభినందించారు

# ఆయిల్ ఫామ్ తో అధిక లాభాలు.

–ఆయిల్ ఫామ్ మొక్కలను 90 శతం సబ్సిడి పై అందజేత.

–డ్రిప్ పై 80 శాతం నుండి 100 శాతం వరకు సబ్సిడీ.

–ఆయిల్ ఫామ్ మొక్క నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాలకు కొనసాగును.

–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





జగిత్యాల జూలై 15 (వుదయం ప్రతినిధి) మంగళవారం ఉద్యాన శాఖ లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ విచ్చేశారు మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆయిల్ పామ్ తోటల సాగు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఈ సందర్భంగా రైతు బుర్రవేణి తిరుపతి క్షేత్రంలో 6 ఎకరాలలో కలెక్టర్ ఆయిల్ పామ్ మొక్కలు నాటారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు ఆయిల్ ఫామ్ మొక్కలను 90శాతం సబ్సిడీ పై 20 రూపాయలకే ఇస్తున్నామని డ్రిప్ పై 80 శాతం నుండి-100శాతం వరకు సబ్సిడీ అందిస్తున్నామని ప్రతి ఎకరానికి 4200 రూపాయలు సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని జిల్లాలో ఇప్పటి వరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు వడగళ్ళ వానల వల్ల నష్టం ఉండదని కోతుల బెడద ఉండదని 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్దారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ గొల్లపల్లి మండల ఎమ్మార్వో వ్యవసాయ అధికారి ఉద్యాన అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారి ప్రజాప్రతినిధులు లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్ క్షేత్ర సిబ్బంది డ్రిప్ కంపెనీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి.

–ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ బి సత్య ప్రసాద్

జగిత్యాల జూలై 15 (వుదయం ప్రతినిధి) ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులు లను ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు గొల్లపల్లి మండలం గుంజపడు పెగడపల్లి మండలం నంచర్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు సూచనలు



అందించాలని అధికారులకు సూచించారు ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ హౌసింగ్ డిఈ భాస్కర్ ఎంపీడీవో లు తహసిల్దార్లు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఉద్యమాల నిర్మాణమే దోపిడి నివారణకు మార్గం

## -ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్



వరంగల్ జులై15 ( వుదయం ప్రతినిధి ) : పాలకుల విధానాలతో ప్రజల మధ్యన అసమానతలు పెరిగి దోపిడీకి గురవుతున్నారని అందుకు ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా ప్రజా ఉద్యమాల నిర్మాణమే ఏకైక పరిష్కారమని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. మాలోత్ సాగర్, ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి కుటుంబాల కార్యకర్తలు ప్రజలు ఎంసిపిఐ(యు) పార్టీలో జాతీయ రాష్ట్ర జిల్లా కార్యదర్శులు మద్ది కాయల అశోక్ ఓంకార్ గాదగోని రవి పెద్దారపు రమేష్ ల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన శంభునిపేటలోని ఆర్ఆర్ గార్డెన్లో జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్ది కాయల అశోక్ ఓంకార్ ప్రసంగిస్తూ కమ్యూనిస్టులను, ప్రజా ఉద్యమాలను బలహీనపర్చాలని పాలకులు అన్ని విధాల కుట్రలు చేస్తున్నారని నిర్బంధాలను ప్రయోగించి కుట్ర కేసులు పెడుతున్నారన్నారు. సమాజంలో దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా ఉద్యమాలు ఉంటాయని ఎంత అణగదొక్కితే అంతకు రెట్టింపు స్థితిలో బలపడతాయని అయితే దోపిడి వర్గాలకు ఉన్న ఐక్యత కమ్యూనిస్టుల మధ్యన లేకపోవడం పాలకులకు ఒక వరంగా మారింది అన్నారు. సమాజంలోని సంపద అందరికీ సమానంగా దక్కేలా శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా కమ్యూనిస్టులు సామాజిక తరగతులు ప్రజా సంఘాలు ఐక్యంగా ప్రజా ఉద్యమాలను నిర్మిస్తే తప్ప ప్రత్యామ్నాయం లేదన్నారు. ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) కమ్యూనిస్టులు ఐక్యతకు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నదని కార్యకర్తల్లో బలహీనతలను లోటుపాట్లను సరిచేసి సరైన దృక్పథంతో ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలపై భారాలు వేయడమే పనిగా పనిచేస్తున్నాయని ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రభుత్వ భూములకు సైతం పట్టాలు ఇండ్లు కనీస సౌకర్యాలు కల్పించకుండా తమ స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా పోరాటాలే పేద ప్రజల సమస్యలు పరిష్కారం చూపాయని అన్నారు. పార్టీలో చేరిన ముఖ్య నాయకులు మాలోత్ ప్రత్యూష గణిపాక ఓదేలు మహమ్మద్ అబ్బు తాటికాయల రత్నం సింగారపు దాసు మాధవి మీరు నిసా రామస్వామి రమేష్ లక్ష్మణ్ ఆశా బేగం అనిల్ సుభాష్ కుమార్ కోటేశ్వర్ యాకయ్య బాబు రాజు రఘుపతి స్వప్న కళ లావణ్య రేణుక ముంతాజ్ ఉమాదేవి తదితరులతోపాటు వెయ్యి మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వం వల్లపు ఉపేందర్ రెడ్డి గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి నర్ర ప్రతాప్ కన్నం వెంకన్న వంగల రాగసుద కనకం సంధ్య మాస్ సావిత్రి గడ్డం నాగార్జున కర్ర రాజిరెడ్డి సుంచు జగదీశ్వర్ నాగెల్లీ కొమురయ్య కొత్తకొండ రాజమౌళి మహమ్మద్ ఇస్మాయిల్ లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా.

## -టీయూడబ్ల్యూజే(ఐజేయు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు

## -ప్రతి మండలానికో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణం కొరకు కృషి చేస్తా.



మెట్‌పల్లి జూలై 15 (వుదయం విలేఖరి) జర్నలిస్టుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు అన్నారు మంగళవారం మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో పట్టణంలోని లిమ్రా గార్డెన్ లో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనానికి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ తో పాటు మెట్ పల్లి కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు ను శాలువతో సన్మానించి గజమాలతో సత్కరించారు అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రావు మాట్లాడుతూ జిల్లా లోని ప్రతి మండలానికి ప్రెస్ భవనం నిర్మాణం కొరకు అర్హులైన పాత్రికేయులకు ఇందిరమ్మ ఇల్లా మంజూరి కొరకు తన వంతుగా కృషి చేస్తానన్నారు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసి సభ్యులందరూ జర్నలిస్టుల సహాయనిధి ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆ నిధితో ఆపదలో ఉన్న తోటి పాత్రికేయులకు సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని దానిని దృష్టిలో పెట్టుకొని నేను కూడా జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం స్థానిక స్థానికేతర నాయకుల సహకారంతో సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తానని అలాగే ప్రతి జర్నలిస్టుకు ప్రమాద బీమా పోస్టల్ బీమా సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాల పార్టీలకతీతంగా అందరి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని అన్నారు అంతకుముందు తన గెలుపులో భాగస్వామ్యమైన మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులకు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు ప్రతి ఒక్కరిని సాలువతో సన్మానించారు మెట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ సన్మానించారు ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ గోపాల చారి జగిత్యాల సీనియర్ రిపోర్టర్లు మదన్మోహన్ అంజయ్య రాకేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ మహమ్మద్ హైదర్ అలీ అల్లె రాము కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్ నరేష్ కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్ నాగిరెడ్డి రఘుపతి సాజిత్ పాషా నిమిష కవి రాజేష్ పవిత్ర ఇందూరి నరేష్ మనోజ్ శ్రీకాంత్ వేణుగోపాల్ సయ్యద్ గౌస్ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ గౌరవ సలహాదారులు దాసం కిషన్ క్యాషియర్ మక్సూద్ జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి పింజరి శివ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్ కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ రఫీ ఉల్లా సోహెల్ హైమద్ ముత్యాల రమేష్ బాశెట్టి హరీష్ విజయసాగర్ సభ్యులు ఆగ సురేష్ బొల్లం రాజు ఆదిల్ పాషా ఏసవేణి గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిని ఇంట్లో నుంచి గెంటేసిన కొడుకులు.

## -ఆర్డీవోకు ఫిర్యాదు



జగిత్యాల జూలై 15 (వుదయం ప్రతినిధి) కొడుకులు కోడళ్లు తనను పోషించక పోగా ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన తులసి వెంకటవ్వ సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది ఆయన సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు మంగళవారం ఫిర్యాదు చేసింది కొడుకులు విదేశాలకు వెళ్లి బాగా సంపాదిస్తున్నా తనకు తిండి పెట్టక కొట్టి ఇంట్లోంచి వెళ్ల గొట్టిన కొడుకులు జగన్ మహేష్ కోడళ్లు గంగ గౌతమి లపై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదేనని లేని తీరుకు జైలు శిక్ష జరిమానాలు తప్పవని హెచ్చరించారు ఫిర్యాదు మేరకు ఆ ఇద్దరు కొడుకులు కోడళ్లపై వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి) సెక్షన్ 4(1). సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలని వృద్ధుల చట్టం అసిస్టెంట్ పద్మజ ను ఆదేశించారు ఆ వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కౌన్సెలింగ్ అధికారి పిసి హన్మంత రెడ్డి ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు దిండిగాల విఠల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సాయి రామా దేవాలయ హుండీ లెక్కింపు.



కోరుట్ల జూలై 15 (వుదయం ప్రతినిధి) శ్రీ సాయిరామ దేవాలయ ఉండే లెక్కింపు తేదీ 15 7 2025 మంగళవారం ఉదయం 10 గంటలకు దేవాలయ మండపంలో విప్పి లెక్కించగా 2 లక్షల 59 వేల 272 రూపాయల నగదు వచ్చినట్లు మిశ్రమ బంగారం 4 గ్రాములు 500 మిల్లి గ్రాములు మిశ్రమ వెండి 560 గ్రాముల 500 మిల్లీగ్రాములుగా వచ్చిందని ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయ శాఖ పరిశీలకులు ఎం రాజమౌళి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బాల నరసయ్య సభ్యులు గడ్డం కిరణ్ పెంట అరవింద్ కోటగిరి నాగభూషణం రాచకొండ దేవరాజం పల్లె సదాశివ్ నిమ్మల శ్రీనివాస్ సాయి సేవా భక్తులు కోరుట్ల పట్టణ పురో ప్రముఖులు దేవాలయ అర్చక సిబ్బంది పాల్గొనట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి కే కాంతరెడ్డి తెలిపారు

# రెండు ఇసుక టిప్పర్ల పట్టివేత



కోరుట్ల జూలై 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం సంగెం గ్రామం నుండి కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న రెండు విసుక టిప్పర్లను కోరుట్ల పోలీసులు రెవెన్యూ ఆర్ఐ ఎండి అమర్ సమ్మర్ కోరుట్ల పట్టణ పెద్ద గుండు సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న ఇసుకట్టుపలను పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించి ఆర్ఐ ఫిర్యాదు మేరకు అట్ట టిప్పర్ డ్రైవర్ ఓనర్ ఎస్.కె హజర్ ధారంగుల వీరన్న డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు


# అంగరంగవైభవంగా ఆషాడ మాస బోనాలు.



కోరుట్ల జూలై 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల కోటి నవదుర్గ అమ్మవారి ఆలయం నుండి ఆషాడ మాస బోనాలు అంగరంగవైభవంగా నిర్వహించారు కొలిచే భక్తులకు కొంగుబంగారంగా నిలిచే శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ ఆలయం నుండి మంగళవారం కోరుట్ల పట్టణ ప్రధాన వీధుల గుండా పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాసం మహిళలు నెత్తిన బోనాలతో అంగరంగవైభవంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో సంఘ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం పద్మశాలి రాష్ట్ర జిల్లా నాయకులు పుర ప్రముఖులు వ్యాపారస్తులు మహిళలు భక్తులు భారీగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు ఆషాడ బోనం అమ్మకు అత్యంత ప్రియం కాగా కోరుట్ల పట్టణ శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో భక్తుల అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు శివసత్తులు ప్రదర్శనలు పోతురాజులు విన్యాసాలు కళాకారులు వివిధ రూపాల్లో ప్రదర్శనలు పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి

# ఆత్మహత్యాయత్నం.

## -చికిత్స పొందుతూ మృతి



కోరుట్ల జూలై 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అంబేద్కర్ నగర్ కు చెందిన అరిసే గంగ నర్సయ్య కు గత మూడు సంవత్సరాల క్రితం సెల్ఫ్ యాక్సిడెంట్ లో తనకి తగిలిన గాయం వల్ల గత కొద్ది రోజులుగా మతిమరుపుతో బాధపడుతున్నారు అదే బాధతో సోమవారం రాత్రి సుమారు పది గంటలకి మోనో కార్పస్ అనే గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందారు మృతుని కొడుకు అరిసే రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు

# ప్రతి పథకం ప్రజలకు చేరాలి,

## -జిల్లా అభివృద్ధి కోసం సమగ్ర చర్యలు అవసరం,

## -కేంద్ర-రాష్ట్ర పథకాలు సమర్థవంతంగా అమలు కావాలి,

## -పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా విద్య, వైద్యం, ఉపాధి కల్పిస్తాం,

## -నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,



నాగర్ కర్నూల్ జూలై 15 (వుదయం ప్రతినిధి) ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, నాగర్ కర్నూల్ జిల్లాను అభివృద్ధి, సంక్షేమంతోపాటు అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలపాలని దిశ కమిటీ చైర్మెన్, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను అధికారులు సమిష్టి సహకారంతో పనిచేసి లబ్ధిదారులకు అందించాలని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్లు పి అమరేందర్,దేవ సహాయం, లతో కలిసి జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి నిర్వహించారు. ఈ సందర్భంగా, జాతీయ రహదారులు, ఎస్సీ కార్పొరేషన్ , వివిధ సంక్షేమ శాఖల రుణాలు విద్య, వైద్య గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం,గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయతీ రాజ్,శిశు సంక్షేమం,పౌర సరఫరాలు, పరిశ్రమల శాఖల, అధికారులతో వారు చేపట్టిన పనులపై సమీక్షించారు. ఆయాశాఖల పనితీరును సమీక్షించిన డాక్టర్ మల్లు రవి ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రగతిపథంలో ముందుంచాలని, అన్నిరంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందుండాలంటే జిల్లాలో ప్రభుత్వ పథకాలు, పనులు, ప్రభుత్వ ప్రణాళికలు, లక్ష్యాలు అన్నిశాఖలు సాధించి తీరాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు జరిగేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తన కు, స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. బ్యాంకర్లు జిల్లాలో కేటాయించిన లక్ష్యం మేరకు అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలన్నారు.వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిష్కరించే విధంగా పంట రుణాలు, ప్రాధాన్యత, ప్రాధాన్యేతర రంగాలకు విరివిగా రుణాలు అందించాలని జాతీయ, ప్రైవేటు, గ్రామీణ బ్యాంకులకు సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధి యూనిట్ల ఏర్పాటు వల్ల ప్రజలు ఆర్థిక అభివృద్ధితో పాటు జిల్లా ఉపాధి పథంలో ముందుంటుందని, బ్యాంక్ అధికారులు మీ మీ బ్యాంకులకు నిర్దేశించిన టార్గెట్‌ను రీచ్ అయ్యేలా ప్రణాళికబద్ధంగా పనిచేసే జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. బ్యాంకర్లు చిరు వ్యాపారులకు విరివిగా రుణాలు అందించి, జిల్లా పేద ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చునున్నట్లు వారిని ప్రోత్సాహించాని నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి బ్యాంకర్లను కోరారు.విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, జిల్లాను ముందుకు నడిపించడం చాలా ముఖ్యమని, ఈ మూడు రంగాలలో అభివృద్ధి సాధించేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా, రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి కావలసిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అంతరాష్ట్రం రహదారుల నిర్మాణం కోసం మద్దిమడుగు మాచారం బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. 2017 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీలకు అందించే రుణాల గ్రౌండింగ్ ను పూర్తిచేయాలని, బ్యాంకర్లు ఎస్సీ కార్పొరేషన్ నిధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఎంపీ ఆదేశించారు. విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు. నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ప్రజలకు జ్ఞానం, నైపుణ్యాలు లభిస్తాయి, తద్వారా వారు మంచి ఉద్యోగాలు పొందడానికి, సమాజంలో రాణించడానికి సహాయపడుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు,పాఠశాలలు మరియు కళాశాలలను విస్తరించడం, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం, విద్యా విధానాన్ని సమూల మార్పుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు ,మరింత మెరుగుపరుస్తున్నామన్నారు.రాష్ట్రంలో విద్యారంగం పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వైద్యం ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతోనే జిల్లాలో మెడికల్ కళాశాలలో మెరుగైన వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వైద్య విద్యార్థులకు నాణ్యమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ ఇవ్వడం, గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధుల నివారణ మరియు నాణ్యమైన చికిత్సకు చర్యలు తీసుకోవడం ద్వారా వైద్య రంగంలో అభివృద్ధికి బాటలు వేసేలా చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలని, 100% విద్యార్థుల నమోదు ప్రక్రియను చేపట్టి పూర్తిస్థాయిలో విద్యార్థులను నమోదు చేయాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు లేకుండా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని ఏవైనా అవసరాలు ఉంటే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఉపాధి అవకాశాలు పెంచడం ద్వారా ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందనే ఉద్దేశంతోనే ప్రజలు పరిశ్రమలను స్థాపించేలా, నైపుణ్యాభివృద్ధికి శిక్షణ ఇవ్వడం, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం వంటి చర్యల ద్వారా ఉపాధి రంగంలో అభివృద్ధి సాధించేలా తపనతోనే తాను నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో పరిశ్రమల ఏర్పాటుకు అభివృద్ధి పరచాలని, జిల్లా కేంద్రంలోనే గతంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేసి పారిశ్రామిక వేత్తలను తయారు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతోనే ఏర్పాటు చేశానని ఎంపీ డాక్టర్ మల్లు రవి వెల్లడించారు. ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా చేపట్టాలని, నీటిపారుదల కాలువల ఆధునికీకరణ, పూడిక తీత పనులకు ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. జిల్లాలో అన్నిరంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసే జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో ప్రతిపాదించిన లక్ష్యాలను సాధించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా పనిచేయాలని ఎంపీ మల్లు రవి అన్నారు.అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. గత దిశ సమావేశంలో నిర్దేశించిన అంశాలను శాఖల వారీగా ఎంపీ పురోగతి పనులను సమీక్షించారు. సంక్షేమ కార్యక్రమాలపై నిరంతర పర్యవేక్షణ, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు సజావుగా జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల సమీక్షలో జిల్లాలో మొత్తం 40 శాఖలు వివిధ రంగాలలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఈ శాఖలు చేపడుతున్న పనులను క్రమం తప్పకుండా సమీక్షించడం జరుగుతోంది. ప్రజలకు అందించే సేవల్లో ఎటువంటి ఆటంకం లేకుండా, ప్రభుత్వ పథకాలు లక్ష్యానికి చేరుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం, అని కలెక్టర్ వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్య, పచ్చదనం, ఉపాధి హామీ, మౌలిక వసతుల వంటి పథకాలు సకాలంలో అమలు కావడానికి అవసరమైన సమన్వయం చేయడం, సంబంధిత శాఖల పనితీరు పర్యవేక్షణ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం రూపొందించిన పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో, పార్లమెంట్ సభ్యులు సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి, ప్రతి పథకం పురోగతిని సమీక్షిస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే మా ప్రథమ కర్తవ్యము. అందుకోసం అన్ని శాఖలు కృషి చేస్తున్నాయి. ఎటువంటి లోపాలు చోటు చేసుకోకుండా క్రమం తప్పకుండా సమీక్షలు కొనసాగుతాయి, అని కలెక్టర్ తెలిపారు. అనంతరం నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, లు మాట్లాడుతూ తమ తమ నియోజకవర్గాల పరిధిలో ఉన్న సమస్యలను దిశా కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు మెరుగైన వసతులు సేవలను అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచనలు అందజేశారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి పనులు అవసరమైన ప్రతిపాదనలను వేగవంతంగా చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యేలు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి వైద్యుల పనితీరును మరింత మెరుగుపరచాలని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రజా ప్రతినిధులము కూడా ఆకస్మిక తనిఖీలు చేపడతామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకాన్ని పెంచేలా పనిచేసే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రతి వైద్యుడిపై ఉందని, ఆ విధమైన సేవలు అందించాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, దిశ కమిటీ సభ్యులు వంకేశ్వరం మణెమ్మ, యం భగవంతు రెడ్డి, వి. చిన్నయ్య, మాదవత్ మోతీలాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ ప్రభుత్వ బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరి గోడ నిర్మాణానికి మమత ప్రభాకర్ దంపతులు 22 వేల 555 రూపాయల విరాళం



కోరుట్ల జూలై 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అయ్యప్ప స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి కోరుట్ల ముంబై వాస్తవ్యులు పిట్ట మమత ప్రభాకర్ దంపతులు 22 వేల 555 రూపాయలు ముంబై నుండి పంపించగా వారి కుటుంబ సభ్యులు అట్టి నగదును మంగళవారం రోజున ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గురుస్వామి అంబటి శ్రీనివాస్ కు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ధన రూపేనా వస్తు రూపేనా సహకరించి ఆలయ అభివృద్ధి పనుల్లో భక్తులు భాగస్వాములు కావాలని కోరారు

ఈ కార్యక్రమంలో ఆలయ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మున్నూరు కాపు ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం...

**ముకాస రాష్ట్ర సెక్రెటరీ జెనెరల్ హరి ఆశోక్ కుమార్**



జగిత్యాల జులై 15 (వుదయం ప్రతినిధి) మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డ్ 2024-2025 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్సీ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో 80 శాతానికి పైగా మార్కులు సాధించిన మున్నూరు కాపు విద్యార్థులకు అందించే ప్రతిభా పురస్కారాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి ఆశోక్ కుమార్ తెలిపారు హైదరాబాద్ కాచిగూడ కార్యాలయంలో ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ ఎంఆర్ వెంకట్ రావు సూచించారని హరి ఆశోక్ కుమార్ మున్నూరు కాపు విద్యార్థుల సమాచారం కోసం తెలిపారు

## అత్యవసర సమయంలో ప్లేట్లెట్లు దానం చేసిన కానిస్టేబుల్...



జగిత్యాల జూలై 15 (వుదయం ప్రతినిధి) ఇటిక్యాల గ్రామానికి చెందిన ఆసం లక్ష్మణ్ (52) ప్లేట్లెట్ల సంఖ్య 13వేలకు పడిపోవడంతో అత్యవసరంగా ప్లేట్లెట్లు అవసరమని పరిస్థితి ఏర్పడింది ఈ విషయం తెలిసిన వెంటనే క్యూఆర్టీలో పనిచేస్తున్న కానిస్టేబుల్ రాజ్ కుమార్ ప్లేట్లెట్లు దానం చేశారు అత్యవసర సమయంలో స్పందించడమే కాకుండా ప్లేట్లెట్లు దానం చేసిన రాజ్ కుమార్ ని చికిత్స పొందుతున్న బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## మండల రైతులు రైతు నమోదు చేసుకోవాలి

నిజాంసాగర్, జూలై 15 (వుదయం ప్రతినిధి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కొరకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా రైతు నమోదు చేసుకోవాలని నిజాంసాగర్ మండల ఏఈవో సాగర్ అన్నారు. ఆయన మంగళవారం వడ్డేపల్లి గ్రామంలో గల రైతు వేదిక ఆవరణలో రైతులతో సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే ప్రతి రైతు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు మరియు దానికి అనుసంధానంగా ఉన్న మొబైల్ నెంబర్ తీసుకుని వచ్చి ఈవో వద్ద రైతు నమోదు చేసుకోవాలని కోరారు. దీని ద్వారా ప్రతి రైతుకు ఒక ప్రత్యేకమైన నెంబర్ కేటాయించడం జరుగుతుందని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా.



పరకాల జులై 15 (వుదయం ప్రతినిధి) :పరకాల మండలం నాగారం గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బొమ్మరాజు రాజమ్మ కుటుంబాన్ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతున్న మల్లక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ అధ్యక్షులు బొజ్జమ్ రవి తండ్రి సారయ్యని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు.

నివాళులు అర్పించిన చల్లా..

పరకాల పట్టణానికి చెందిన బిఆర్ఎన్ నాయకులు మాజీ ఎంపిటిసి,కౌన్సిలర్ చందుపట్ల తిరుపతి రెడ్డి తల్లి చందుపట్ల రాధమ్మ ప్రథమ వర్ధంతిలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్‌లో కాంగ్రెస్ నేతల సన్మాన కార్యక్రమం ఉత్సాహంగా



పెద్దపల్లి జిల్లా, జూలై 15 (వుదయం) ప్రతినిధి:కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించాయి. సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య, మైనారిటీ సెల్ నాయకుడు ఎండి మునీర్ జన్మదినాల సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు బాణాసంచాలు పేల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేస్తూ హర్షాతిరేకం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాజనవెన సదయ్య, మాజీ ఎంపిటిసీలు మొగిలి సదానందం, మాజీ ఎంపీటీసీ పోచాలా సదానందం, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాముడి తిరుపతిరెడ్డి, సబ్బటి రాయమల్లు, యువజన అధ్యక్షుడు సొన్నాయి టెక్కం శివరామకృష్ణ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి రహీం, గీస రాజయ్య, మోటం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాయకుల సేవలను గుర్తుచేసుకుంటూ, వారితో కలిసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించామని నాయకులు తెలిపారు. ఈ వేడుకలు పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపినట్టు నాయకులు అభిప్రాయపడ్డారు.

## కేంద్ర ఎన్నికల సంఘం తీసుకువస్తున్న సంస్కరణలపై టిడిపి పలు కీలకమైన సూచనలు

న్యూ ఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం తీసుకువస్తున్న సంస్కరణలపై పలు కీలకమైన సూచనలని తెలుగుదేశం పార్టీ చేసింది. ఈసీతో మంగళవారంఆరుగురు సభ్యుల టీడీపీ బృందం ఢిల్లీలో భేటీ అయింది. టీడీఎల్పీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు నేతృత్వంలో ఈసీ అధికారులని టీడీపీ నేతలు కలిశారు. టీడీపీ బృందంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీలు దగ్గుమళ్ల ప్రసాదరావు, బైరెడ్డి శబరి, నేతలు కూన రవికుమార్, జ్యోత్స్న ఉన్నారు.కేంద్ర ఎన్నికల సంఘానికి ఓ లేఖను టీడీపీ బృందం అందజేసింది. ఈవీఎంలపై ఓటర్ల జాబితా పరంగా టీడీపీ నేతలు కీలక సూచనలు చేశారు. సీజీఏ (%జూ+%) ఆధ్వర్యంలో వార్షిక తృతీయ పక్ష ఆడిట్ నిర్వహించింది. పార్టీలు, ఎన్నికల విధానాల్లో మార్పులతో పాటు పలు అంశాలపై చర్చించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని ఈసీ తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు - జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలుచేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు.

# దివికేగిన నటనలో మేటి సుందరి

07 జనవరి 1938న శుభ గడియల్లో రుద్రమ్మ - బైరప్ప పుణ్య దంపతులకు బెంగుళూరులో చిన్నారి సరోజా దేవి జన్మించింది. పోలీసు అధికారి అయిన తండ్రి బైరప్పకు నాటకాలంటే మక్కువ ఉండేది. ఆయన నాటకాల్లో కూడా వివిధ పాత్రలు వేసే వారు. చిన్నతనంలోనే సరోజా దేవితో నటింపజేసి మురిసి పోయేవారు. దక్షిణ భారత చలన చిత్ర తెరపై నటిగా మెరిసిన "అభినవ సరస్వతి" సరోజా దేవి నటనను చూసి ప్రేక్షకులు మురిసిపోయే వారు. తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషా సినిమాల్లో నటించింది మన సరోజా దేవి. సరోజా దేవి అందాల రాసిగా, నటనలో మేటిగా, పలు భాషలో స్పష్టంగా మాట్లాడే నటిగా, అత్యుత్తమ చారిత్రాత్మక సినిమాల్లో గంభీర మనోహర నటిగా, ముఖకవళికలు - హావభావాలతో, అందాన్ని అభినయంతో మేళవించి వెండి తెరపై తనదైన చెరగని ముద్రను వేశారు. పాఠశాల విద్యను పూర్తి చేసిన సరోజా దేవి ఉపాధ్యాయ వృత్తిని ఇష్టపడినప్పటికీ, తన 13వ ఏట ఆమె నటించిన నాటకాన్ని చూసిన నిర్మాత 'కన్నప్ప భాగవతార్' చొరవతో 1955లో 'మహాకవి కాళిదాస' కన్నడ చిత్రంతో సినిమాలో తెరంగేట్రం చేసింది. సినీ అవకాశాలు పెరగడంతో మద్రాసుకు మకాం మార్చి తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో సహితం నటించింది. సరోజా దేవి నటించిన హిందీ సినిమా 'ససురాల్'ను చూసిన ఉత్తరాది ప్రేక్షకులు ఆమెను "మద్రాస్ కా సుందరి" అని అభివర్ణించారు. తన జీవిత కాలంలో దాదాపు 200లకు పైగా సినిమాల్లో నటించి తన నట ప్రతిభను ప్రదర్శించి విమర్శకులను సహితం మెప్పించారు. తొలి తెలుగు సినిమా 'పెళ్లి సందడి' అయినప్పటికీ విడుదలైన తొలి తెలుగు సినిమాగా 'పాండురంగ మహత్యం' నిలిచింది. హిందీలో దిలీప్ కుమార్, సునీల్ దత్, రాజేంద్ర కుమార్, తమిళంలో ఎం జీ ఆర్, శివాజీ గణేషన్, జెమినీ గణేషన్, తెలుగులో ఎన్ టి ఆర్ లాంటి నాటి అగ్ర నటుల సరసన నటించి మెప్పించారు. ఒక్క ఎం జీ ఆర్‌తో కలిసి 30, శివాజీ గణేషన్‌తో 25 విజయవంతమైన సినిమాల్లో నటించింది మన సరోజా దేవి. ప్రముఖ బహుభాషా నటుడు కోట శ్రీనివాసరావు మృతి నుంచి తెలుగు ప్రేక్షకులు తేరుకోక ముందే మరో బహుభాషా నటి కూడా తన 87వ ఏట తుది శ్వాస విడవడం సినీ అభిమానుల మనసును కలిచి వేస్తున్నది. అలనాటి విశ్వ సుందరి తన నటన, అభినయాలతో ప్రేక్షకులను కట్టి పడేసి మంత్ర ముగ్ధులను చేసిన బి సరోజా దేవి వయసు రీత్యా వచ్చిన అనారోగ్యాల కారణంగా బెంగుళూరులోకి తన నివాసంలో కన్ను మూసింది. సరోజా దేవి 19వ ఏటనే వంద సినిమాల్లో, 23వ ఏటనే 161 సినిమాల్లో నటించి ఏడు దశాబ్దాల పాటు సినీ పరిశ్రమలో తన అసమాన ప్రతిభను రుజువు చేసుకుంది. శ్రీహర్షను వివాహమాడిన సరోజా దేవికి భువనేశ్వరి, ఇందిరా పరమేశ్వరి అనే ఇద్దరు కూతుర్లు, గౌతం రామచంద్ర అను కుమారుడు ఉన్నారు. బి సరోజా దేవి నటించిన అనేక సాంఘీక, చారిత్రాత్మక, పౌరాణిక తెలుగు సినిమాల్లో భూకైలాస్, జగదేక వీరుని కథ, శ్రీ కృష్ణార్జున యుద్ధం, శ్రీ సీతారామకల్యాణం, దారుడు మూతలు, ఆత్మ బలం, అమరశిల్పి జక్కన్న, పండంటి కాపురం, విజయం మనదే, శకుంతల, దాన వీర శూర కర్ణ, నిరీక్షణ, యమధర్మరాజు, అల్లుడు దిద్దిన కాపురం, సామ్రాట్ అశోక లాంటి అనేక ప్రేక్షక ఆదరణ పొందిన సినిమాలు ఉన్నాయి. సరోజా దేవి నటనకు సమస్త భారతం అబ్బురపడింది. ఆమె నటనకు నిదర్శనంగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ(1967)', 'పద్మభూషన్(1992)', డా: రాజ్ కుమార్ జీవన సాఫల్య పురస్కారాల(2001)తో పాటు ఎన్ టి ఆర్ పురస్కారం(2009) కూడా పొందారు. సినీ సంఘాల్లో ప్రధాన భూమిక నిర్వహించిన సరోజా దేవి పలు దాతృత్వ కార్యక్రమాలను కూడా చేపట్టడం విశేషం. తన ఏడు దశాబ్దాల సినీ జీవితంలో గాసిప్‌లు లేని, మచ్చలేని ధైర్యమైన మాహా నట రాణిగా ప్రత్యేకతను చాటుకున్నారు. వంటలు చేయడం, సరదాగా మాట్లాడడం, కాలానికి తగ్గట్లుగా తన నటనను మలుచుకోవడం, టీవీ షోల్లో పాల్గొనడం లాంటి ప్రత్యేకతలను సొంతం చేసుకున్న సరోజా దేవి తెలుగు సినీ తెరపై చిరస్మరణీయ ముద్రను వేశారు.

# చర్మరోగ నివారిణి 'నఖ రంజని'

గోళ్ళకు రంగును కలిగించే గోరింటాకు "నఖరంజని" అని పేరు. ఆషాడంలో గోరింటాకు పెట్టుకునే ఆచారం అనాదిగా ప్రబలంగా ఉంది. ఆయుర్వేద శాస్త్ర ప్రకారం గోరింట మంచి మూలిక. దాని ఆకులే కాదు... పూవులు, వేళ్ళు, బెరడు, విత్తనాలు, గింజలు, ఓషధ గుణాలు కలిగి ఉంటాయి. హన్నొటాన్నిక్ ఆసిడ్తో కూడి ఒకరకమైన చిరువిషం ఉంటుంది. గింజలో చమురుంటుంది. పూలతో అత్తరు, వాసన నూనె తయారు చేస్తారు. ఆకు నూరి ముద్దలో నిమ్మరసం కలిపి అరికాళ్ళకు పెట్టుకుంటే అరికాళ్ళ మంటలు, నొప్పులు తగ్గుతాయి. నూరిన ముద్దతో తెల్ల గుగ్గిలము కలిపి నుది టికి పట్టిస్తే తలనొప్పి తగ్గగలదు. ఈ మందును మశూచి బాధితుల పాదాలకు పట్టిస్తే, రోగుల కళ్ళలో అమ్మవారు పోయే దని చెపుతారు. ముద్దతో కీళ్ళనొప్పులు మటుమాయం అవుతాయి. ఆకుల నుండి తయారు చేసిన మలామా గాయాలను, కురుపులను మాన్పుతుంది. బెణుకులు, వాపులు, కషాయంతో కాపడం వల్ల తగ్గు తాయి. దీనిని పుక్కిట పెడితే నోటిలో పుండ్లు తగ్గుతాయి. గోరింట పువ్వులతో. నింపిన గుడ్డ సంచిని తలగడగా పెట్టుకుంటే మంచి నిద్ర కలిగిస్తుంది. గోరింటాకు ముద్దను గోళ్ళకు పెట్టుకోవడం వలన చక్కని రంగు కలిగిం చడమే కాక, వ్యాధుల బారి నుండి కాపాడుతుంది. గోరింటకు శరీరం లోని వేడిని తగ్గించే శక్తి ఉంది. గోరింట పొడిని మందుగా తీసుకోవడం, గోరింటతో కాచిన నూనెను వాడడం చిట్కా వైద్యంలో ఉన్నదే. కేవలం ఆషాఢం లోనే కాదు. శుభకార్యాల సందర్భాలలోనూ గోరింటాకు పెట్టుకోవాలని పెద్దలు సూచిస్తారు. గోరింటాకు ధారణ తెలుగు పడుచులలో విధివిధాయక కృత్యమైన్నది. అరికాళ్ళలో నూరిన ముద్ద చుక్క పెట్టుకుని, అది బాగా పట్టినట్లయితే అయిదవతన వృద్ధియని, బాగా పండితే భర్త ప్రేమ అధికమవుతుందని విశ్వాసం. ఆషాఢంలో మెట్టింటి నుండి పుట్టింటికి చేరుకునే కొత్త పెళ్ళి కూతుళ్ళు, పుట్టింట ఉన్న మనసు మెట్టినింటి ఉన్న భర్త ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ, గోరింటాకు పెట్టుకోవడం అనాదిగా ఆచరణలో ఉంది. జ్యేష్ట మాసంలో మొదలైన వర్షాలు ఆషాఢం వరకు ఊపందుకుంటాయి. అలా ఆడపడుచులు ఎక్కువగా వర్షాలలో తడవడం కద్దు. ఇక పొలం పనులు చేసుకునే వారు నిత్యం కాళ్ళు, చేతులు తడపకుండా ఉండలేరు. అలా చర్మ వ్యాధులు రావడం, గోళ్ళు దెబ్బ తినడం సహజం. అందుకే ఈ ఉపద్రవ నివారణకు గోరింటాకు కన్నెల నుండి వృద్ధుల వరకు ధారణ నిత్యకృత్యంగా మారింది. గోరింట ఆకును కాచు, చింత పండు, నిమ్మరసంతో మెత్తగా నూరి, మగపి ల్లలు, ఆడపిల్లలు, స్త్రీలు చేతి వేళ్ళకు, పారా ణిగా పాదాలకు పెట్టు కుంటారు. తద్వారా చర్మం, గోళ్ళు చిక్కని ఎర్రని రంగుతో శోభాయమానం అవుతాయి. కృత్రిమమైన రసాయనిక పదార్థాలతో తయారైన గోళ్ళరంగు కంటె గోరింటతో చేసుకున్న ముద్దతో పాత పద్ధతిని విడనాడకుండా ఉండాల్సిన అవస రాన్ని ప్రస్తుత తరుణంలో గుర్తెరగాలి. ఆషా ఢంలో గోరింటాకు పెట్టుకొమ్మన్నారని, ఎక్కడ పడితే అక్కడ దొరికే కోన్లమీద ఆధార పడడం మంచిది కాదు. అది శరీరానికి తాకినప్పుడు అందులో ఉండే లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపురంగు ఏర్పడుతుంది. కానీ చాలా రకాల కోన్లలో, కృత్రి మంగా ఎరుపు రంగును కలిగించే రసాయనాలు ఉపయోగించడం వల్ల ఎలర్జీ కలిగే అవకాశాలున్నాయి. కనుక సహజ సిద్ధమైన గోరింటనే వాడడం మంచిది.

# సైన్య ఆధునీకరణలో కృష్ణారావుది చెరగని ముద్ర

జనరల్ కృష్ణారావు భారత ప్రసిద్ధ సైనిక అధికారులలో ఒకరు. ఆయన దూరదృష్టి గలవారు. 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో పాల్గొని అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఆయన చేసిన సేవలు అసమానాలు. 1980 దశక ప్రారంభంలో భారత సైన్యాన్ని ఆధునీకరించడం ప్రారంభించారు. ఒక తరం సైనికులను ప్రేరేపించారు. జనరల్ కె.వి. కృష్ణారావుగా ఖ్యాతి నందిన కొటికల పూడి వెంకట కృష్ణారావు, జూలై 16 1923న విజయవాడలో కె.ఎస్. నారాయణ రావు, లక్ష్మీరావు దంపతులకు జన్మించారు. ఆయన ఆగష్టు 9, 1942 న ఇండియన్ ఆర్మీలో చేరారు. 1947 లో విభజన వరకు, యువ అధికారిగా ఉన్నపుడే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్, బెలూచిస్తాన్ లలో ఆయన పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో విధులు నిర్వర్తించారు. భారత సైనిక దళాల మాజీ ఛీఫ్ ఆయ్యాక, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, మణిపూర్, త్రిపుర రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసారు. ఆయన జమ్మూ కాశ్మీరు గవర్నరుగా మొదటిసారి 1989 జూలై 11 నుండి 1990 జనవరి 19, రెండవసారి 1993 మార్చి 13 నుండి 1998 మే 2 వరకు పనిచేసి చెరగని ముద్ర వేశారు. 1947 లో విభజన వరకు విస్తృతమైన పంజాబ్ అవాంతరాల సమయంలో, తూర్పు మరియు పశ్చిమ పంజాబ్ లలో పనిచేశారు. 1947 - 48లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపక శిక్షకులలో కృష్ణారావు ఒకరు. 1949 - 51 మధ్య ఆయన డిఫెన్స్ అకాడమీలో పని చేశారు. 1965 - 66లో లడఖ్‌లో ఒక దళానికి, 1969 - 70లో జమ్మూ ప్రాంతంలో ఇన్‌ఫాంట్రీ విభాగానికి కమాండర్‌గా వ్యవహరించారు. 1970 - 72 మధ్య నాగాలాండ్, మణిపూర్‌లలో తిరుగుబాట్ల అణచివేత దళాలకు నేతృత్వం వహించారు. 1971 యుద్ధంలో రావు అందించిన సహకారం, దేశం యొక్క ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండి పోతుంది. ఆ కాలంలో, ఆయన విభాగం 1971లో భారత - పాకిస్తాన్ యుద్ధంలో కూడా పాల్గొంది. సిల్హెట్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడంలో, ఈశాన్య బంగ్లాదేశ్ విముక్తికి కీలక పాత్ర పోషించారు. ఆ యుద్ధంలో కృష్ణారావు చూపిన ధైర్యం, సాహసోపేత నిర్ణయాలు, నాయకత్వ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం పరమ విశిష్ట సేవా పతకంతో సత్కరించింది. 1975 - 76 మధ్యకాలంలో, దేశ భవిష్యత్ రక్షణ కోసం పునర్వ్యవస్థీకరణ, ఆధునీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ఆయన 1978-79 మధ్య ఆర్మీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా పని చేశారు. తదనంతరం, పదోన్నతి పొందారు. 1979-81 మధ్య కాలంలో వెస్టర్న్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్- ఇన్ - చీఫ్ గా పని చేశారు. కృష్ణా రావు జూన్ 1, 1981 న ఆర్మీ స్టాఫ్ చీఫ్ గా నియమితులై, జూలై 1983 వరకు సమర్థ వంతంగా పని చేశారు. మార్చి 1982 నుండి జూలై 1983 వరకు సర్వీసులలో అత్యున్నత నియామకం అయిన చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ కూడా అయ్యారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బర్మా, బెలూచిస్తాన్ లలో పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల్లో విధులు నిర్వర్తించారు. ఆయన ఆర్మీ ఛీఫ్ గా 1983 లో పదవీ విరమణ చేసారు. కృష్ణారావు సేవలను గుర్తించిన కేంద్రం ఆర్మీ చీఫ్‌గా రిటైరైన అనంతరం ఆయనకు గవర్నర్‌గా అవకాశం కల్పించింది. 1984-89 మధ్య నాగాలాండ్, మణిపూర్, త్రిపుర గవర్నర్‌గా ఆయన పని చేశారు. మధ్యలో 1988లో కొంతకాలం పాటు మిజోరం గవర్నర్‌గా అదనపు బాధ్యతలను నిర్వర్తించారు. 1989 - 90 మధ్య, తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో ప్రాక్సీ యుద్ధం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు, 1993 - 1998 మధ్య జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా తిరిగి పని చేశారు. ఉగ్రవాదం, తిరుగు బాట్లతో అట్టుడికిన కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనేందుకు కృషి చేశారు. ఆయన జనవరి 30 2016 న న్యూఢిల్లీలో మరణించారు.

## నేపాల్‌ను సరిహద్దు ప్రాంతంలో జోరుగా రూ.2వేల నోట్ల మార్పిడి అక్రమ వ్యాపారం

న్యూ డిల్లీ జూలై 15: నేపాల్‌ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతంలో రూ.2వేల నోట్ల మార్పిడి అక్రమ వ్యాపారం జోరుగా సాగుతున్నది. రూ.2వేల నోట్లు తీసుకొని వాటికి బదులుగా రూ.1200 నుంచి రూ.1600 వరకు ఇస్తున్నట్లు ఆదాయపు పన్నుశాఖ దర్యాప్తులో తేలింది. చెలామణి నుంచి పూర్తిస్థాయిలో నోట్లు ఆర్‌బీఐకి చేరలేదు. ఫిబ్రవరి నెలలో నేపాల్ సరిహద్దులోని అనేక ప్రాంతాల్లో లక్నోలోని ఆదాయపు పన్నుశాఖ దర్యాప్తు విభాగం దాడులు చేసి కీలకమైన ఆదేశాలు సేకరించింది. ఈ వ్యవహారంపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నది.సరిహద్దుకు ఇరువైపులా నోట్లను మార్చే ఈ అక్రమ వ్యాపారం జోరుగా జరుగుతోందని ఆదాయపు పన్ను శాఖ అధికారులు పేర్కొంటున్నారు. సరిహద్దులోని రక్సౌల్, రుపైదిహా, బర్హి వంటి ప్రదేశాలకు ఆదాయపు పన్ను శాఖ బృందాలు విచారణ జరుపగా.. నోట్ల మార్పిడి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇందులో ఎక్కువగా నిరుద్యోగ యువకులను వాడుకుంటున్నారని.. ప్రతిగా వారికి కమిషన్ ఇస్తున్నట్లు తేలింది. అయితే, ప్రస్తుతం అధికారులు ఓ నోట్లు ఎక్కడికి పంపుతున్నారో తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు.ప్రస్తుతం నిబంధనల ప్రకారం రూ.2వేల నోట్లను ఆర్‌బీఐ కార్యాలయాలు, పోస్టాఫీస్‌లలో మాత్రమే డిపాజిట్ చేసేందుకు అవకాశం ఉంది. రూ.30వేల వరకు పరిమితి ఉంది. ప్రస్తుతం ఆదాయపు పన్నుశాఖ నేపాల్ సరిహద్దులో ఉన్న పోస్టాఫీసులపై దృష్టి సారించాయి. గత కొంతకాలంగా రూ.2వేల నోట్లను ఎవరు మార్పిడి చేస్తున్నారో తెలుసుకునేందుకు ఐటీ ప్రయత్నిస్తున్నది. అయితే, నోట్లను మార్చుకునే వ్యక్తులు ఫేక్ ఐడీలను ఉపయోగిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అయితే, ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు కోసం ఆదాయపు పన్నుశాఖ కొందరు ప్రైవేట్ వ్యక్తులను రూ.2వేల నోట్లతో నేపాల్‌కు పంపింది. అక్కడ వారంతా ఈ నోట్లను సులభంగానే మార్చుకున్నారు. ఆదాయపు పన్నుశాఖ ఈ ఆపరేషన్‌ను గోప్యంగా నిర్వహించారు. కనీసం పోలీసుల సహాయం తీసుకోకపోవడం విశేషం. ఈ దర్యాప్తు సమయంలో నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లో వేలాది యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని ఆదాయపు పన్నశాఖకు సమాచారం అందింది. అక్రమ మసీదులు, మదర్సాలు, సమాధులను నిర్మించేందుకు అక్రమ మత మార్పిడిలకు దీన్ని ఉపయోగిస్తున్నారని.. తమిళనాడుకు చెందిన ఓ సంస్థ నిధులు సమకూరుస్తున్నట్లుగా సమాచారం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.

## ఇండియన్ ఆర్మీపై పరువునష్టం వ్యాఖ్యల కేసులో రాహుల్ గాంధీకి బెయిలు మంజూరు

లక్నోజూలై 15 : ఇండియన్ ఆర్మీపై పరువునష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారన్న కేసులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కి ఊరట లభించింది. ఆయనకు ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు మంగళవారంనాడు బెయిలు మంజూరు చేసింది. రూ.20,000 వ్యక్తిగత పూచీకత్తు, రెండు ష్యూరిటీలు సమర్పించాలని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ అలోక్ వర్మ ఆదేశించారు. తదుపరి విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేశారు.రాహుల్ మంగళవారంనాడు కోర్టు ముందు హాజరుకాగా, గతంలో ఐదు పర్యాయాలు ఆయన విచారణకు గైర్హాజరయ్యారు. 2020లో భారత్, చైనా బలగాల మధ్య ఘర్షణల సమయంలో భారత సైనికుల మనోభావాలను దెబ్బతీసేలా రాహుల్ వ్యాఖ్యలు చేశారంటూ బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాత్సవ ఈ పిటిషన్ వేశారు. భారత్ జోడో యాత్ర సమయంలో సరిహద్దుల్లోని పరిస్థితిని రాహుల్ ప్రస్తావిస్తూ, అరుణాచల్ ప్రదేశ్‌లో భారత సైనికులను 'కొడుతుంటే' మీడియా ఎలాంటి ప్రశ్నలు వేయడం లేదని అన్నట్టు పిటిషనర్ పేర్కొన్నారు. భారత సైనికుల మనోభావాలను రాహుల్ దెబ్బతీశారని ఆరోపించారు.